ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 100 | పేజీలు: 6 | వెల: రూ.3/- | సోమవారం 20 జులై 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# జమ్ము కశ్మీర్‌ను ముంచెత్తిన భారీ వర్షాలు



**17 మంది మృతి ...**
**పలువురు గల్లంతు**
**వైష్ణోదేవి, శివ్‌ఖోరీ**
**యాత్రలకూ తాత్కాలిక బ్రేక్**

**జమ్మూ కాశ్మీర్ జులై 19 (ప్రభాత ఉదయం)**

జమ్ము కశ్మీర్‌లోని సరిహద్దు జిల్లాలైన పూంచ్, రాజౌరిలో ఆదివారం కురిసిన భారీ వర్షాలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో కనీసం 17 మంది ప్రాణాలు కోల్పోగా, మరికొందరు గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు. రహదారులు దెబ్బతినడం, వాగులు ఉప్పొంగడంతో సహాయక చర్యలకు ఆటంకాలు ఎదురవుతున్నప్పటికీ, పలు ప్రభుత్వ శాఖలు సంయుక్తంగా సహాయక చర్యలను కొనసాగిస్తున్నాయి. మరోవైపు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తన దిల్లీ పర్యటనను మధ్యలోనే ముగించుకుని జమ్ముకు తిరిగి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు తెలిపారు. పూంచ్ జిల్లాలోని సురన్‌కోట్ తహసీల్ అత్యంత తీవ్రంగా ప్రభావితమైంది. లోయర్ ముర్రా గ్రామంలో భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడి ఓ ఇంటిపై పడింది. ఆ సమయంలో ఇంట్లో ఉన్న ఎనిమిది మంది శిథిలాల కింద చిక్కుకున్నారు. రెస్క్యూ సిబ్బంది ఐదుగురి మృతదేహాలను వెలికితీశాయి. వీరిలో..మిగతా 2లో

# ఎస్ఐఆర్‌పై నిర్లక్ష్యాన్ని సహించబోం

## ఆగస్టు మూడు వరకు గాంధీభవన్‌కు రావద్దు

**నేతలకు సీఎం రేవంత్ కఠిన ఆదేశాలు!**
**ఎస్ఐఆర్‌పై రేవంత్ కఠిన ఆదేశాలు**
**ఆగస్టు 3 వరకు క్షేత్రస్థాయిలోనే ఉండాలని నేతలకు సూచన**
**గాంధీభవన్‌కు రావొద్దన్న సీఎం**
**నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరిక**
**ఉత్తమ 100 బీఎల్‌ఏలకు రాహుల్‌తో కలిపిస్తామని హామీ**



**హైదరాబాద్, జులై 19 (ప్రభాత ఉదయం)**

ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి పార్టీ నాయకత్వాన్ని అప్రమత్తం చేశారు. ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా ప్రతి నాయకుడు క్షేత్రస్థాయిలో ఉండి ప్రక్రియను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎస్ఐఆర్‌పై నేడు నిర్వహించిన వర్చువల్ సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, ఎస్ఐఆర్ సమన్వయకర్తలు పాల్గొన్నారు. ఎస్ఐఆర్ బాధ్యతలు అప్పగించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ ఇన్‌ఛార్జిలంతా తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పనిచేయాలని సీఎం ఆదేశించారు. జిల్లాల వారీగా మంత్రులు పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని, చివరి బాధ్యత వారిపైనే ఉంటుందని స్పష్టం చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమన్వయ బాధ్యతలను మరింత సమర్థంగా నిర్వహించాలని సూచించారు. ఎస్ఐఆర్ గడువును ఆగస్టు 3 వరకు పొడిగించడాన్ని అవకాశంగా మలుచుకోవాలని రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం నుంచి 10 మంది ఇన్‌ఛార్జి మంత్రులు జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొంటూనే ఎంపీలు తమకు కేటాయించిన ప్రాంతాల్లో సమీక్షలు కొనసాగించాలని ఆదేశించారు. బాధ్యతలు నిర్వర్తించని ఎంపీలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటివరకు రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 489 ఎస్ఐఆర్ సమావేశాలు నిర్వహించినట్లు సీఎం తెలిపారు. వెనుకబడిన నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కొంతమంది నాయకులు హైదరాబాద్‌కే పరిమితమై పని చేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆగస్టు 3 వరకు గాంధీభవన్‌కు ఎవరూ రావొద్దని సీఎం స్పష్టం చేశారు. చైర్మన్ పదవులు, ..మిగతా 2లో




## ప్రజా సంక్షేమమే
# ప్రభుత్వ లక్ష్యం

**ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు చేరవేస్తా...**
**ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**కామేపల్లి, జులై 19 (ప్రభాత ఉదయం)**

ప్రజలకు మెరుగైన మౌలిక సదు-పాయాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్, రహదారులు, తాగునీరు వంటి మౌలిక వసతులను మరింత బలోపేతం చేసి అభివృద్ధి ఫలాలను ప్రతి గ్రామానికి చేరవేస్తామని తెలిపారు. ఆదివారం కామేపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన ఆయన సుమారు రూ.11.80 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగా అడవి మద్దులపల్లి గ్రామంలో రూ.2.85 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ ఉపకేంద్రం అందుబాటులోకి ..మిగతా 2లో



# విశ్వవిజేతగా స్పెయిన్..

## ఫిఫా ప్రపంచకప్ కైవసం

**న్యూఢిల్లీ, జులై 19 (ప్రభాత ఉదయం)**

ఫిఫా ప్రపంచకప్‌ను స్పెయిన్ సొంతం చేసుకుంది. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో అర్జెంటీనాపై 1-0తో గెలుపొంది విశ్వవిజేతగా నిలిచింది. ఇరుజట్లు గోల్ కోసం తీవ్రంగా శ్రమించాయి. మ్యాచ్ నిర్ణీత సమయంలో ఫలితం తేలకపోవడంతో.. ఎక్స్‌ట్రా టైమ్ కేటాయించారు. ఈ క్రమంలోనే 106వ నిమిషంలో స్పెయిన్ ఆటగాడు ఫెర్రాన్ టొర్రెస్ గోల్ కొట్టాడు. స్పెయిన్‌కు ఇది రెండో ప్రపంచకప్ టైటిల్. గతంలో 2010లో ఓసారి విజేతగా నిలిచింది. గత టోర్నీలో ప్రిక్వార్టర్స్‌లోనే వెనుదిరిగాక, పక్కా ప్రణాళికలతో అడుగులేస్తూ 2023 నేషన్స్ లీగ్, 2024 యూరో కప్ గెలిచిన స్పెయిన్.. ఇప్పుడు ప్రపంచకప్‌ను సొంతం చేసుకుంది. ఫైనల్ మ్యాచ్‌లో స్పెయిన్ ఆటగాళ్లు స్పష్టమైన ఆధిక్యం కనబర్చారు. బంతిని 68 శాతం తమ నియంత్రణలోనే ఉంచుకున్నారు. గోల్‌పోస్ట్ వైపు 11 షాట్లు సంధించారు. అయితే.. అర్జెంటీనా గోల్‌కీపర్ మార్టినెజ్.. పెట్టని గోడలా మారి, ప్రత్యర్థి గోల్స్‌ను కట్టడి చేశాడు. మరోవైపు.. అర్జెంటీనా ప్లేయర్ ఫెర్నాండోకు 90+3 నిమిషంలో రెడ్ కార్డ్ జారీ అయ్యింది. దీంతో ఈ జట్టు 10 మంది ప్లేయర్లతోనే మిగతా ఆట కొనసాగించింది.

## జాతీయ పోలీస్ అకాడమీలో
# లైంగిక వేధింపులు

**ట్రైనీ ఐపీఎస్‌పై కేసు నమోదు**
**హైదరాబాద్ లోని జాతీయ పోలీస్ అకాడమీలో లైంగిక వేధింపుల కలకలం రేగింది.**
**జాతీయ పోలీస్ అకాడమీలో లైంగిక వేధింపులు : ట్రైనీ ఐపీఎస్‌పై కేసు నమోదు**

**హైదరాబాద్, జులై 19 (ప్రభాత ఉదయం)**

హైదరాబాద్ లోని జాతీయ పోలీస్ అకాడమీలో లైంగిక వేధింపుల కలకలం రేగింది. తోటి మహిళా ట్రైనీ ఐపీఎస్ అధికారిణిని లైంగికంగా వేధించాడనే ఆరోపణలపై ఒక ట్రైనీ ఐపీఎస్ అధికారిపై కేసు నమోదైంది. పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న తోటి ఐపీఎస్ ట్రైనీ ఉదయ్ కృష్ణారెడ్డి తనను తీవ్రంగా వేధిస్తున్నాడంటూ బాధితురాలు అత్తాపూర్ పోలీసులను ఆశ్రయించింది. ఉదయ్ కృష్ణారెడ్డి తనకు నిరంతరం ..మిగతా 2లో






## ప్రతి జిల్లాలో ఎల్‌నినో కమాండ్
# కంట్రోల్ రూమ్స్: మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, జులై 19 (ప్రభాత ఉదయం)**

సాగునీటి విషయంలో తమకు ఎలాంటి భేషజాలు లేవని ఎన్డీఎస్ఏ చెబితే తప్పకుండా మేడిగడ్డ, కన్నెపల్లి నుంచి నీళ్లు ఎత్తిపోస్తామని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. ప్రతి జిల్లాలో ఎన్‌నినో సంబంధిత కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. తాజా పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటలపై ..మిగతా 2లో

## నేటి నుండి
# పార్లమెంట్ సమావేశాలు

**పార్లమెంట్‌లో ఎనిమిది బిల్లులు పెడతాం**
**బిజినెస్ అడ్వైజరీ కమిటీలో నిర్ణయం**

2



# జమ్ము కశ్మీర్‌ను ముంచెత్తిన భారీ వర్షాలు

**మొదటి పేజీ తరువాయి...**

రెండేళ్ల చిన్నారి కూడా ఉంది. అదే తహసీల్‌లోని సంగ్లా గ్రామంలో ఆకస్మిక వరదల ధాటికి మరో ఇల్లు పూర్తిగా కొట్టుకుపోయింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు గల్లంతయ్యారు. సంగ్లా గ్రామంలో ఆకస్మిక వరదల ధాటికి మరో ఇల్లు పూర్తిగా కొట్టుకుపోయింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు గల్లంతయ్యారు. వర్షాలు పడుతున్నప్పటికీ స్థానిక పరిపాలన, పోలీసులు, విపత్తు నిర్వహణ బృందాలు, ఇతర ప్రభుత్వ శాఖలు కలిసి సహాయక చర్యలను ముమ్మరం చేశాయి. గల్లంతైన వారి కోసం గాలింపు కొనసాగుతుండగా, ప్రమాదకర ప్రాంతాల నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. గాయపడిన వారికి వైద్యసేవలు అందిస్తున్నారు.

**రాజౌరిలోనూ వరదల ప్రభావం**

రాజౌరి జిల్లాలోనూ రాత్రంతా కురిసిన వర్షాలకు నదులు, వాగులు ప్రమాదకర స్థాయిలో ప్రవహించాయి.

**పరిస్థితిని సమీక్షించిన సీఎం, ఎల్‌జీ**

మరోవైపు లెఫ్టినెంట్ గవర్నర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా కూడా సంబంధిత అధికారులతో పరిస్థితిని సమీక్షించి, బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలని ఆదేశించారు.



సహాయక చర్యల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రజల ప్రాణాల రక్షణ ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని, నష్టపోయిన కుటుంబాలకు అవసరమైన అన్ని విధాలా సహాయం అందిస్తామని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితిపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆదివారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం బంగాల్ పర్యటనలో ఉన్న ఆయన జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్, సీఎంతో ఫోన్‌లో మాట్లాడారు. బాధిత ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణకు కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన అన్ని విధాలా సహాయం అందిస్తామని హామీ ఇచ్చినట్లు అధికార వర్గాలు తెలిపాయి.

**వైష్ణోదేవి, శివ్‌ఖోరీ యాత్రలకూ తాత్కాలిక బ్రేక్**

ఐఎండీ హెచ్చరికతో అమర్‌నాథ్ యాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు. యాత్రికుల భద్రత దృష్ట్యా పహల్గాం, బాల్తాల్ మార్గాలతో పాటు జమ్ములోని భగవతి నగర్ యాత్రి నివాస్ నుంచి కూడా యాత్రికుల ముందుకు వెళ్లేందుకు అనుమతి నిలిపి వేసినట్లు అధికారులు వెల్లడించారు. రియాసి జిల్లాలోని ప్రసిద్ధ మాతా వైష్ణోదేవి ఆలయానికి జరిగే యాత్రను కూడా తాత్కాలికంగా నిలిపివేశారు. భక్తులు అధికారిక ప్రకటనలను మాత్రమే విశ్వసించాలని, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని అధికారులు తెలిపారు. అదే జిల్లాలోని ప్రముఖ శివ్‌ఖోరీ ఆలయ యాత్రను కూడా తాత్కాలికంగా రద్దు చేశారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు**

జులై 23 వరకు జమ్మూకశ్మీర్‌లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు, యాత్రికులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. నదులు, వాగులు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాలకు వెళ్లవద్దని హెచ్చరించారు. యాత్రకు బయలుదేరే భక్తులు తాజా అధికారిక ప్రకటనలను పరిశీలించిన తర్వాతే ప్రయాణ ప్రణాళిక రూపొందించాలని విజ్ఞప్తి చేశారు.

# నేటి నుండి పార్లమెంట్ సమావేశాలు

**న్యూఢిల్లీ, జులై 19 (ప్రభాత ఉదయం)**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ప్రారంభం కానున్న నేపథ్యంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన అఖిలపక్షం భేటీ జరిగింది పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు ఆదివారం నిర్వహించిన అఖిలపక్ష సమావేశాన్ని విపక్షాలు వాకౌట్ చేయడంపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తీవ్రంగా స్పందించారు. ఇది పూర్తిస్థాయి బహిష్కరణ కాదని, కేవలం సింబాలిక్ నిరసన మాత్రమేనని అన్నారు. సమావేశం ముగిసిన అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన, సమావేశం మొత్తం సానుకూల వాతావరణంలో సాగిందని తెలిపారు. అలాగే వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టేందుకు మొత్తం ఎనిమిది బిల్లులను జాబితా చేసినట్లు పేర్కొన్నారు.

**పార్లమెంట్ సజావుగా సాగాలని విజ్ఞప్తి**

దేశ ప్రజలు పార్లమెంట్ సమర్థంగా పనిచేయాలని కోరుకుంటున్నారని, సభ తరచూ అంతరాయం కలగడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని రిజిజు అన్నారు. ప్రతిపక్షాలు తమ అభిప్రాయాలను బలంగా వినిపించవచ్చని, అయితే సభ కార్యకలాపాలు నిలిచిపోయేలా వ్యవహరించవద్దని కోరారు. సభ గౌరవాన్ని కాపాడేలా అన్ని పార్టీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తీసుకొచ్చే బిల్లులపై విస్తృతంగా చర్చ జరగాలని తాము కోరుకుంటున్నామని రిజిజు పేర్కొన్నారు. సభలో అంతరాయాలు ఏర్పడితే చిన్న పార్టీలకు మాట్లాడే అవకాశం కోల్పోతారని చెప్పారు. అనంతరం బిల్లులను చర్చ లేకుండానే ఆమోదించారని ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సరికాదని వ్యాఖ్యానించారు. ప్రతి బిల్లును సభ్యులు పూర్తిగా పరిశీలించి అభిప్రాయాలు చెప్పిన తర్వాతే ఆమోదం పొందాలని ప్రభుత్వం కోరుకుంటోందని వివరించారు. ఎన్‌సీపీఐకి చెందిన 20 మంది లోక్‌సభ సభ్యులు కొత్త పార్టీతో అనుబంధం కోరుతూ స్పీకర్‌కు లేఖ ఇచ్చారని, వారికి ప్రత్యేక సీటింగ్ ఏర్పాటు చేయాలని కూడా విజ్ఞప్తి చేసినట్లు రిజిజు తెలిపారు. ఈ అంశం ప్రస్తుతం స్పీకర్ పరిశీలనలో ఉందని చెప్పారు. అలాంటి పరిస్థితిలో ఆ ఎంపీలను అఖిలపక్ష సమావేశానికి ఆహ్వానించకుండా ఎలా ఉండగలమని ప్రశ్నించారు. లోక్‌సభ అందరిదని, ప్రతి సభ్యుడికి హక్కులు ఉంటాయని స్పష్టం చేశారు. ఎంపీల గుర్తింపు, పార్టీ విలీనం వంటి అంశాలు పూర్తిగా లోక్‌సభ స్పీకర్ పరిధిలోకి వస్తాయని, ఆ అంశంపై ఎలాంటి వ్యాఖ్యలు చేయబోనని రిజిజు పేర్కొన్నారు. అన్ని రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరపడం ప్రభుత్వ బాధ్యత అని, ఏకాభిప్రాయం కోసం అందరినీ సమావేశాలకు ఆహ్వానించడం సహజ ప్రక్రియ అని చెప్పారు. ప్రస్తుతం లోక్‌సభ, రాజ్యసభ సచివాలయాలు విడుదల చేసిన బులెటిన్‌లో ఎనిమిది బిల్లుల జాబితా మాత్రమే ఉందని రిజిజు తెలిపారు. అదనంగా మరే బిల్లును ప్రవేశపెట్టాల్సి వచ్చినా ముందుగా బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) లో చర్చించి, ప్రతిపక్షాలకు సమాచారం ఇచ్చిన తర్వాతే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. జీరో అవర్, ప్రత్యేక ప్రస్తావనలు వంటి అంశాలు సాధారణ పార్లమెంటరీ ప్రక్రియలో భాగమేనని, ప్రతి సభ్యుడికి వాటిపై మాట్లాడే హక్కు ఉంటుందని చెప్పారు. ఇదిలా ఉండగా లోక్‌సభ స్థానాల సంఖ్య పెంపు, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లును ప్రభుత్వం తీసుకురావచ్చన్న ఊహాగానాలు ఉన్నాయి. అయితే జాబితా చేసిన వాటిల్లో అలాంటి బిల్లు లేదని కేంద్రం స్పష్టం చేసింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 20న ప్రారంభమై ఆగస్టు 13 వరకు కొనసాగనున్నాయి. ఈ సమావేశాల్లో కీలక బిల్లులు, ప్రజా ప్రాధాన్య అంశాలపై చర్చలు జరగనున్నాయి.

**రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాదాలకు నమస్కరించిన సుప్రియా**

మరోవైపు, పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు నిర్వహించిన సర్వపక్ష సమావేశంలో ఒక ఆసక్తికరమైన సంఘటన చోటుచేసుకుంది. ఎన్ సి పి పార్టీ ఎంపీ సుప్రియా సూలే, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాదాలను తాకి నమస్కరించారు. మంత్రి కూడా ఆమెను నవ్వుతూ ఆశీర్వదించారు. సమావేశం ముగిసిన తర్వాత బయటకు వస్తున్న సమయంలో ఈ సంఘటన జరిగింది.

# చింతల్ సర్కిల్ శివనగర్‌లో అక్రమ నిర్మాణాల జోరు

## ఫిర్యాదు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారుల మౌనం వెనుక మతులబు ఏంటి...?

## ప్రజా పాలనలోనూ పట్టించుకోని అధికార యంత్రాంగం

## అక్రమ సంపాదన ధ్యేయంగా టౌన్ ప్లానింగ్ అధికారులు

## లక్ష కొట్టు...అదనపు అంతస్తు కట్టు అంటున్న అధికారుల వైనం

## జిహెచ్ఎంసి అధికారులే అండగా ఉన్నారని బహిరంగంగా చెప్పుకుంటున్న అక్రమ నిర్మాణదారుడు

**కుత్బుల్లాపూర్, జూన్ 19 (ప్రభాత ఉదయం)**

చింతల్ సర్కిల్ జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని శివనగర్ లో అక్రమ నిర్మాణాలు యదేచ్చగా కొనసాగుతున్నాయి. డివిజన్ పరిధిలోని శివనగర్ లో ఇదే పరిస్థితి నెలకొంది. శివనగర్ లోని అంగన్వాడీ కేంద్రం పక్కనగల ఇరుకు సందులో ఓ అక్రమ నిర్మాణదారుడు జి ప్లస్ 5 అంతస్తులు నిర్మాణాన్ని చేపడుతున్నాడు. అక్రమ నిర్మాణదారున్ని ఎవరైనా ప్రశ్నిస్తే ఏకంగా అధికారులే అమ్యామ్యాలు తీసుకొని అండగా నిలుస్తున్నారని బహిరంగంగా చెప్పుకుంటున్నాడు. జి ప్లస్ 5 అంతస్తులు నిర్మిస్తే జరగరానిది ఏదైనా జరుగుతే బాధ్యులు ఎవరు అని స్థానికులు అధికారులను ప్రశ్నిస్తున్నారు.? అక్రమ నిర్మాణదారుడు అధికారులే అండగా నిలుస్తున్నారని చెప్పడం...అధికారులు ఏ తరహాలో అవినీతికి పాల్పడుతున్నారో అర్థమవుతుందని స్థానికులు గుసగుసలాడుతున్నారు.

**అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారుల మౌనం ఎందుకు..?**

అక్రమ నిర్మాణాన్ని అరికట్టాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులే సూత్రధారులుగా వ్యవహరిస్తూ నడిపిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అదనపు అంతస్తుకు ఇంత అని వసూలు చేస్తూ అక్రమాలను సక్రమంగా మారుస్తున్నారని ప్రజలు చెవులు కోరుకుంటున్నారు. ఇంత జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిహెచ్ఎంసి నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా నిబంధనలకు విరుద్ధంగా పుట్టగొడుగుల్లా వెలుతున్నా అక్రమ కట్టడాలపై



చర్యలు తీసుకోవడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు.

**టౌన్ ప్లానింగ్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేస్తున్న పట్టించుకోవడం లేదు**

ఈ అక్రమ నిర్మాణాలపై స్థానిక ప్రజలు పలుమార్లు ఫిర్యాదు చేసిన ఈ అక్రమ నిర్మాణాల వైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక భారీగా ముడుపులు చేతులు మారుతున్నాయని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జిహెచ్ఎంసిలో అవినీతి అక్రమాలు ఏ స్థాయిలో ఉన్నాయో ఈ ఘటనలు తేటతెల్లం చేస్తున్నాయని ప్రజలు మండిపడుతున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో కొందరు సెక్షన్ అధికారులు నెలనెలా లక్షల్లో అక్రమంగా సంపాదిస్తున్నారని ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. అనుమతులకు మించి ఇస్తారాజ్యంగా నిర్మాణాలు జరుగుతున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు కేవలం నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో అక్రమార్కులు మరింత రెచ్చిపోయి ఎలాంటి భయం లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారు. గల్లీలో సైతం అనుమతులు లేని కట్టడాలు వెలుస్తున్న తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్న అధికారుల తీరిపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అక్రమ నిర్మాణాలను కూల్చివేయాల్సిన వారే లంచాలకు అలవాటు పడి కనీసం అటువైపు చూడకపోవడం దారుణమని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో భవన, కమర్షియల్ నిర్మాణదారులు అడ్డు అదుపు లేకుండా తమ ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్నారు. ఈ అక్రమలపై ఎన్ని ఫిర్యాదులు చేసిన అధికారులు మాత్రం మొద్దు నిద్ర నటిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**తూతూ మంత్రంగా నోటీసులు**

ఎవరైనా ఫిర్యాదులు చేస్తే అక్రమ నిర్మాణ దారుల వద్ద నుండి భారీగా ముడుపులు తీసుకుంటూ తూతూ మంత్రంగా వారికి నోటీసులు ఇచ్చి వదిలేస్తున్నారని, ఆ తర్వాత వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణ దారులకు పరోక్షంగా సహకరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. చింతల్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలను పెంచి పోషించడం సర్వసాధారణంగా మారిందని, అధికారులు ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం కలిగిస్తూ కోట్లు గడిస్తున్నారు అని స్థానికులు ఆరాపించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా అదనపు అంతస్తులు నిర్మిస్తున్నా, అధికారులు మాత్రం రాజకీయ నాయకులు కనుసన్నల్లో పనిచేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సామాన్య ప్రజల ఫిర్యాదు చేసిన అధికారులు ఏమాత్రం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు.

**ప్రజా పాలనలోనూ పట్టించుకోని అధికార యంత్రాంగం**

అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసి విసిగిపోయిన స్థానిక ప్రజలు ప్రజా పాలనలోనూ ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో తమ గోడు వినేవారు లేరా అని ప్రశ్నిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశాక ప్రజా పాలన పేరుతో ప్రజలకు ప్రభుత్వ అధికారులకు మధ్య సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ఎంతో ఉపయోగపడుతుందని భావించినా... క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు మారడం లేదని ప్రజలు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను కూడా అధికారులు పట్టించుకోకుండా అక్రమ నిర్మాణాలకు వత్తాను పలుకుతున్నారంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని అలాగే అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారులు ప్రజాక్షేత్రంలో పర్యటించాలి కానీ, రాజకీయ నాయకులకు వత్తాసు పలకకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇకనైనా ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదులను స్వీకరించిన పిదప సంబంధిత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



## జాతీయ పోలీస్... అకాడమీలో

# లైంగిక వేధింపులు

**మొదటి పేజీ తరువాయి...**

అసభ్యకరమైన మెసేజ్‌లు పంపుతూ, మానసికంగా వేధిస్తూ, దుర్భాషలాడుతున్నాడని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది.

**కత్తితో బెదిరించి.. ప్రైవేట్ వీడియోలు తీసి..**

బాధితురాలు అందించిన ఫిర్యాదు ప్రకారం.. నిందితుడు ఉదయ్ కృష్ణారెడ్డి ఆమెను జూలై 9వ తేదీన జుట్టుపట్టుకుని బలవంతంగా గదిలోకి లాక్కెళ్లి, మెడపై కత్తి పెట్టి బెదిరించాడు. అంతటితో ఆగకుండా, ఆమెకు సంబంధించిన కొన్ని ప్రైవేట్ వీడియోలను రికార్డ్ చేశాడు. అనంతరం ఆమె మొబైల్ ఫోన్‌ను బలవంతంగా లాక్కొని, ఆ ప్రైవేట్ వీడియోలను ఆమె భర్తకు వాట్సాప్ ద్వారా పంపాడని బాధితురాలు ఆరోపించింది. బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డిపై అత్తాపూర్ పోలీసులు ఆరు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. బీఎన్ఎస్ 74,75,77, 315(2) , ఐటీ యాక్ట్ 66 (సి) కింద కేసు నమోదు చేసిన పోలీసులు.. దీనిపై త్వరలోనే ఉదయ్ కృష్ణారెడ్డి స్టేట్మెంట్ ను నమోదు చేసేందుకు సిద్ధమవుతున్నారు. దేశంలోనే అత్యున్నత పోలీస్ శిక్షణా కేంద్రంలో.. కాబోయే ఐపీఎస్ అధికారుల మధ్య ఇలాంటి ఘటన చోటుచేసుకోవడం పోలీస్ వర్గాల్లో తీవ్ర సంచలనంగా మారింది. పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తును వేగవంతం చేశారు

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..

**మొదటి పేజీ తరువాయి...**

వస్తే పరిసర గ్రామాలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడుతుందని తెలిపారు. అనంతరం రూ.3.95 కోట్ల వ్యయంతో తాళ్లగూడెం నుంచి నర్సయ్యకుంట వరకు (ఎంపీపీఎస్ పాఠశాల మీదుగా) నిర్మించనున్న బీటీ రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే రూ.5 కోట్ల వ్యయంతో ఇల్లందు ఆర్అండ్‌బీ రహదారి నుంచి కామేపల్లి స్మశానవాటిక వరకు పెద్ద చెరువు మీదుగా నిర్మించనున్న బీటీ రహదారి పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఈ పనులు పూర్తయితే రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు గ్రామీణాభివృద్ధికి మరింత వేగం చేకూరుతుందని అన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సమాన ప్రాధాన్యం ఇస్తోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, టీజీఎన్‌పీడీసీఎల్ ఎండీ వరుణ్ రెడ్డి, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, రాందాస్ నాయక్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, టీజీఎన్‌పీడీసీఎల్ డైరెక్టర్ వి. మోహన్ రావు, సీఈ రాజు చౌహాన్, ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసాచారి, పీఆర్ ఎస్ఈ జి. వెంకట్ రెడ్డి, ఈఈ మహేష్ బాబు, కామేపల్లి తహసీల్దార్ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌పై నిర్లక్ష్యాన్ని సహించబోం

**మొదటి పేజీ తరువాయి...**

పార్టీ పోస్టుల కోసం గాంధీభవన్ చుట్టూ తిరిగేవారికి నియామకాలు ఉండవని తేల్చిచెప్పారు. జులై 30న మరోసారి సమగ్ర సమీక్ష నిర్వహించి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నివేదికలు పరిశీలిస్తామని వెల్లడించారు. బూత్ లెవల్ అధికారుల (బీఎల్ఓ) నివేదికలపై మాత్రమే ఆధారపడొద్దని సీఎం సూచించారు. పార్టీ తరఫున పనిచేస్తున్న బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) నివేదికలను కూడా తప్పనిసరిగా పరిశీలించాలని ఆదేశించారు. పార్టీ బీఎల్ఏలతో నిరంతర సమన్వయం కొనసాగించాలని, క్షేత్రస్థాయిలో వారి సేవలను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. రానున్న పది రోజులు నాయకులంతా నియోజకవర్గాల్లోనే పర్యటించాలని రేవంత్‌రెడ్డి చెప్పారు. గాంధీభవన్ బృందం బీఎల్ఏ, బీఎల్ఓ నివేదికలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అత్యుత్తమంగా పనిచేసిన 100 మంది బీఎల్ఏలకు రాహుల్ గాంధీని కలిసే అవకాశం కల్పించడంతో పాటు ఆయనతో ఫొటో దిగే అవకాశం కూడా ఇస్తామని ప్రకటించారు.

## ప్రతి జిల్లాలో ఎల్‌నినో కమాండ్

# కంట్రోల్ రూమ్స్: మంత్రి శ్రీధర్ బాబు

**మొదటి పేజీ తరువాయి...**

ప్రణాళిక అమలు చేస్తామన్నారు. సాగునీటి విషయంలో తమకు ఎలాంటి భేషజాలు లేవని, ఎన్డీఎస్ఏ చెబితే తప్పకుండా మేడిగడ్డ, కన్నెపల్లి నుంచి నీళ్లు ఎత్తిపోస్తామన్నారు. ఒక్కరోజు లక్ష క్యూసెక్కులు రాగానే విపక్ష నేతలు గోల చేశారని ప్రస్తుతం గోదావరిలో 16వేల క్యూసెక్కుల వరద కూడా లేదన్నారు. ఎన్‌నినో పరిస్థితులపై కరీంనగర్ కలెక్టరేట్‌లో ఇవాళ మంత్రుల బృందం సమీక్ష నిర్వహించింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో చేపట్టాల్సిన చర్యలపై మంత్రుల బృందం సమీక్షించారు. వివిధ శాఖలు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు మంత్రులు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీధర్ బాబు.. భూగర్భ జలాల పరిరక్షణపై సమగ్రంగా సమీక్ష నిర్వహించామన్నారు. ఒక సీనియర్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించామన్నారు.

**మీరు అధికారంలో ఉండగా ఎవరు అడ్డుకున్నారు:**

కేటీఆర్ యువతను పక్కదారిపట్టించే ప్రయత్నం చేస్తున్నారని, తెలంగాణ వచ్చిన తర్వాత కూడా బీఆర్ఎస్ గ్రూప్-1 పరీక్షలు సరిగా నిర్వహించలేదని విమర్శించారు. పదేళ్లు ఉద్యోగాలు ఇవ్వకుండా బీఆర్ఎస్‌ను ఎవరైనా అడ్డుకున్నారా అని ప్రశ్నించారు. రెండున్నరేళ్లలో 56 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పామని.. జాబ్ క్యాలెండర్ విడుదల చేశామన్నారు.

# పూరి జగన్నాథుడి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

## పూరి జగన్నాథ స్వామివారి రథయాత్రలో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్








**రాజేంద్రనగర్,జులై19(ప్రభాత ఉదయం)**

పూరి జగన్నాథుడి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు.నార్సింగ్ సర్కిల్ కోకోపేట్ పరిధిలోని హరే కృష్ణ హరే రామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన శ్రీ పూరి జగన్నాథ స్వామివారి రథయాత్ర మహోత్సవం,ప్రత్యేక పూజా కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జగన్నాథ స్వామివారి రథయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ భక్తిశ్రద్ధలతో స్వామివారికి నమస్కరించి ఆశీస్సులు పొందారు.అనంతరం ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ..జగన్నాథ స్వామివారి కృపాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని,సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని,వ్యవసాయం,పాడి పరిశ్రమతో పాటు అన్ని రంగాలు అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.అదేవిధంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలందరూ ఆనందంగా,సుభిక్షంగా జీవించాలని,నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు జగన్నాథ స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.




# మద్దసి, మదారి కురువలకు రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న బడా నాయకులు

## మాజీ కౌన్సిలర్,కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ మండిపాటు

**రాజేంద్రనగర్,జులై19(ప్రభాత ఉదయం)**

మద్దసి,మదారి కురువలకు రాజ్యాంగం ద్వారా అందాల్సిన హక్కులను బడా నాయకులు కాలరాస్తున్నారని మాజీ కౌన్సిలర్,కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారం కాటేదాన్ డివిజన్ బాబుల్ రెడ్డినగర్ లోని శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయంలో బిర లింగేశ్వర స్వామి కళ్యాణ మండపంలో తెలంగాణ మదారి కురువ,మదాసి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం రాజేంద్రనగర్ మండలం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కులజుల అవగాహన సదస్సులకు ముఖ్య అతిథులుగా కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ మాజీ కౌన్సిలర్,డి.రంగన్న వ్యవస్థాపక అధ్యక్షులు పాల్గొన్నారు.జేఏసీ కన్వీనర్ కురువ చిన్న మల్లయ్య,రాష్ట్ర కోశాధికారి పసుపుల అశోక్,రాష్ట్ర నాయకులు తిక్కన్న మాట్లాడుతూ..మన కులపత్ర సాధన ద్వారా కుల హక్కులను ఎలా పొందాలి,అనే అంశంపై ముఖ్య మేలుకువలను భారత రాజ్యాంగం ద్వారా సంక్రమించిన వివిధ ప్రోత్సకాలు మొత్తంగా వివరించడం జరిగిందన్నారు.గత డెబ్బై ఆరు సంవత్సరాల నుంచి మన కులస్తులు కోల్పోయిన హక్కుల విధము,సవరించుకోవలసిన ముఖ్య లోపాలను కులజులకు వివరించడం జరిగిందన్నారు.సభకు హాజరైన కులజుల సమక్షంలో ఎన్నికైన రాజేంద్రనగర్ మండల కమిటీని పరిచయం చేస్తూ వారి సేవలను ఉపయోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అశోక గ్రాండ్ హోటల్ యజమాని అశోక్,బెల్లంపల్లి వెంకటేష్,బాలరాజు అడ్వకేట్,పోతురాజు మల్లేష్,కిష్టప్ప,గిర్ని రాములు,ఉప్పల్ శీను,సెంట్రింగ్ శంకర్,వెంకటరమణ,రాజలింగం,నామాల రాము,మహేందర్,రఘువీర్,శివకుమార్,శేఖర్,పెద్ద సంఖ్యలో మాదారి కురువ,మాదాసి కురువ కులజూలు తదితరులు పాల్గొన్నారు.




# ఐడిఎ బొల్లారం పోలీస్ ఇన్స్పెక్టర్ సుధీర్ కుమార్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**పటాన్ చెరు, జూలై 19( ప్రభాత ఉదయం) :**

ఐడిఏ బొల్లారం పోలీస్ ఇన్స్పెక్టర్'గా బాధ్యతలు చేపట్టిన వి.సుధీర్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి.చంద్రారెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.పారిశ్రామికవాడలో నేరాల నియంత్రణ, శాంతి భద్రతల స్థాపనకు కృషి చేయాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణకు తమ సంపూర్ణ సహకారాన్ని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ, స్థానిక నాయకులు సంపత్ రెడ్డి, రమణయ్య, మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు, రాజ్ గోపాల్, చంద్రారెడ్డి, చక్రపాణి, దీననాథ్, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్, యువజన నాయకులు దిగంబర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలిక అదృశ్యం

**బుద్వేల్, జూలై 19 (ప్రభాత ఉదయం)**


వనం అశ్విని

చాంద్రాయణగుట్ట లో నివాసం ఉండే అక్క ఇంటికి వచ్చిన ఓ యువతి అదృశ్యమైన సంఘటన ఇది. రాజేంద్రనగర్ ఎస్ఐ రాజ్ కుమార్ తెలిపిన వివరాలు ఈ విదంగా ఉన్నాయి.... మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ మండలం ఎర్రవల్లి గ్రామానికి చెందిన కురుమయ్య కూతురు వనం అశ్విని (16) బాలానగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతుంది. మూడు రోజుల క్రితం చాంద్రాయణగుట్ట లో నివాసం ఉండే ఆక్క మమత ఇంటికి వచ్చింది. అక్కడ ఒక్క రోజు ఉన్న అశ్విని తిరిగి ఎర్రవల్లి వెళతానని అక్కకు చెప్పి అరాంఘర్ బస్ స్టాప్ కు వచ్చింది. అక్కడ ఆమె బాలానగర్ వైపు వెళ్లే బస్సు కాకుండ ఇమ్లీబన్ బస్ స్టాండ్ వెళ్లే బస్సు ఎక్కి వెళ్లిపోయింది. తన కుమార్తె ఇంటికి రాకపోవడంతో కురుమయ్య రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ రాజ్ కుమార్ ధర్యాప్తు చేస్తున్నారు.

# ముగ్గురు పిల్లల తల్లి అదృశ్యం

**బుద్వేల్ జూలై 19 (ప్రభాత ఉదయం)**


విస్లావత్ లలిత

పెళ్లయి ముగ్గురు పిల్లలు ఉన్న తల్లి వారిని ఇంట్లో వదిలిపెట్టి కనిపించకుండ పోయింది. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బవానీ కాలనీ లో రెండు రోజుల క్రితం జరిగిన ఈ సంఘటన వివరాలను ఎస్ఐ రాజ్కుమార్ వెల్లడించారు. పరిగి ప్రాంతానికి సమీపం లో ఉన్న ఓ తండా కు చెందిన విస్లావత్ లలిత (29) , భాస్కర్ లు భార్యభర్తలు. వీరికి ముగ్గురు సం తానం ఉన్నారు. సంవత్సరం క్రితం వీరు బ్రతుకుదెరువు కోసం నగరానికి వచ్చి బవానీ కాలనీ లో నివారం ఉంటున్నారు. భాస్కర్ టైల్స్ పని చేస్తాడు. తరచు ఇతరులతో ఫోన్లో మాట్లాడే విస్లావత్ లలిత మూడు రోజుల క్రితం పిల్లలను ఇంట్లో వదిలేసి వెళ్లిపోయింది. భర్త భాస్కర్ తెలిసిన వారి వద్ద వెదికినా ఫలితం లేకుండా పోయింది. రాజేంద్రనగర్ పోలీసులకు విర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ రాజ్ కుమార్ దర్యాప్తు చేస్తున్నారు.

# ఎమ్మెస్సీ ఇంక్రిమెట్స్ సమస్యపై నేడు వ్యవసాయ వర్సిటీ యాజమాన్యానికి వినతి అందజేత

**బుద్వేల్, జూలై 19 (ప్రభాత ఉదయం)**




ఈ నెల 20న వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్యాపకులందరు పరిపాలన భవనం వద్దకు రావాలని టాసా ప్రతినిధులు ఓ ప్రకటన లో విజ్ఞప్తి చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అధ్యాపకులుగా పనిచేస్తున్న వారిని ఎమ్మెస్సీ ఇంక్రిమెంట్స్ సమస్య తీవ్ర ఆందోళనకు గురి చేస్తుందన్నారు. సమస్య పరిష్కారం కోసం ఈ నెల 20న మద్యాహ్నం 12 గంటల కు రాజేంద్రనగర్ లోని వర్సిటీ పరిపాలన భవనం వద్ద వర్సిటీ యాజమాన్యానికి వినతి పత్రాన్ని అందజేయనున్నట్లు తెలంగాణ అగ్రికల్చరల్ సైంటిస్ట్ అసోసియేషన్ (టాసా) ప్రతినిధులు ఓ ప్రకటన లో తెలిపారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేయాల్సిన అవసరం ఉం దన్నారు. ఎమ్మెస్సీ ఇంక్రిమెంట్స్ కు సంభందించిన వారందరు హాజరు కావాలన్నారు.



# ప్రతి ఒక్కరు భక్తిపై అవగాహన ఉండాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 19 (ప్రభాత ఉదయం)**

ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడవాలని సద్గురు శ్రీధర్ శర్మ సూచించారు. ఆదివారం కేటీదొడ్డి మండల కేంద్రంలోని టీచర్ గోవిందు 41వ ఆరాధన కార్యక్రమాన్ని భక్తులు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోటకద్ర దత్తపీఠం శ్రీధర్ శర్మ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మికపై భక్తులకు ప్రవచనాలు చేశారు. గ్రామంలోని ఉదయం నుండి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులందరికీ పీఠం ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు ఉన్నారు.


హైదర్‌గూడలో భక్తులు


# పర్యావరణ రహితంగా బోనాలు

**బుద్వేల్, జూలై 19 (ప్రభాత ఉదయం)**

అత్తాపూర్ సర్కిల్ హైదర్ గూడ చారిత్రాత్మక ఈదమ్మ, పోచమ్మ దేవాలయం బోనాల ఉత్సవాలను పర్యావరణ రహితంగా నిర్వహించాలని ఉత్సవ కమిటీ నిర్ణయించింది. ఆగస్టు 9వ తేదీన జరిగే ఈ ఉత్సవంలో సకల జనులు పాల్గొనాలని కమిటీ పిలుపునిచ్చింది. హైదరరేడ ప్రణవభక్త సమాజం, వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఉత్సవ కమిటీ సమావేశం జరిగింది. సకల జనుల భాగస్వామ్యంతో పర్యావరణానికి అనుకూలంగా ఆదర్శంగా నిలవాలని కమిటీ తీర్మానించింది. ఈ నెల 9న ఈ ఉత్సవాలు ప్రారంభమై సాయంత్రం ముగుస్తాయని తెలిపారు.

# ప్రొబేషనరీ ఐపీఎస్ ఉదయ్ క్రిష్ణారెడ్డిపై పలు సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసిన అత్తాపూర్ పోలీసులు

**రాజేంద్రనగర్, జూలై 19 (ప్రభాత ఉదయం) :**



నగర శివారులోని శివరాంపల్లి లో గల సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పోలీస్ అకాడమీ (ఎస్ వీ పీ ఎన్ పీ ఏ) లో ప్రొబేషనరీ ఐపీఎస్ ఆఫీసర్ గా శిక్షణ పొందుతున్న ఉదయ్ క్రిష్ణారెడ్డి పై ఓ మహిళా ట్రైనీ ఐపీఎస్ అధికారిణీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు అయ్యింది. అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి 11 గంటలకు ఎస్ఐ శ్రీనివాస్ కేసు నమోదు చేశాడు. ఎఫ్ఎఆర్ 824/2026 ప్రకారం నమోదైన కేసు వివరాలను అత్తాపూర్ పోలీసులు వెల్లడించారు. మహిళా ట్రైనీ ఐపీఎస్ అధికారిణి 74, 75,77,78,79,127(2) , 115(2) , 351(2) 2525, 66, 672 ఐటీ యాక్ట్ 2008 సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేశారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఆ అధికారిని శివరాంపల్లిలోని సర్దార్ వల్లభాయి పటేల్ జాతీయ పోలీస్ అకాడమీ లో ట్రైనీ ఐపీఎస్ ఆఫీసర్ గా శిక్షణ పొందుతుంది. 2026 జూన్ 23 రోజు నుంచి అదే అకాడమీ లో ట్రైనీ ఐపీఎస్ అధికారి గా శిక్షణ పొం దుతున్న ఉదయ్ క్రిష్ణారెడ్డి తనను వేధిస్తున్నాడని ఫిర్యాదు లో పేర్కొంది. వాట్సాప్ లో అసభ్యకర మెసెజ్ లు పంపిస్తున్నాడన్నారు. శిక్షణ పొందుతున్న మరి కొందరు ట్రైనీ ఐపీఎస్ అధికారులతో తెలుగు లో తన పట్ల తప్పుగా చెబుతున్నాడన్నారు. తాను ఇంకొకరితో మాట్లాడుతున్నానని, కలసి ఉంటున్నానని నిందలు వేశాడని ఫిర్యాదు లో పేర్కొన్నారు. అవి నిజమే అని ఒప్పుకోవాలని తనపై ఒత్తిడి తీసుకువచ్చాడని ఆమె వాపోయింది. బిట్చ్ అంటు షేమ్ లెస్ అంటు తనను తిట్టాడని పేర్కొంది. నా ఫోన్ లో ఉన్న మెసెజ్ లను చూపించమని ఒత్తిడి తెచ్చేవాడన్నారు. 2026 జూలై 8వ తేదీన తన ఫోన్ లాక్కుని తన రూమ్ లోకి తీసుకెళ్లి పాస్వర్డ్ ఓపెన్ చేయమని ఒత్తిడి చేశాడన్నారు. 2026 జూలై 9వ తేదీన రాత్రి 9గంటలకు తనను వెంబడించి తన రూమ్కు తీసుకువెళ్లి వెంట్రుకలు పట్టుకుని కత్తి మెడమీద పెట్టి కండోమ్ పాకెట్లు పైన వేసాడన్నారు. 2026 జూలై 10రోజున తనపై అసభ్యకరంగా ప్రవర్ధించాడన్నారు. 2026 జూలై 8వ తేదీన తనపై చేతులేసాడని ఫిర్యాదు లో పేర్కొంది. నా ప్రమేయం లేకుండ ప్రైవేటు వీడియో తీసుకుని నా భర్తకు పంపించాడని తెలిపింది. నా పేరు ను చెడ్డదిగా చేయడానికి ప్రయత్నించాడని ఫిర్యాదు లో పేర్కొంది. ఉదయ్ క్రిష్ణారెడ్డి పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు లో పేర్కొంది. కేసు నమోదు చేసుకున్న అత్తాపూర్ పోలీసులు దర్యాప్తు చేసు న్నారు.

# లైసెన్స్ పొందిన డీలర్ల వద్దనే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలి

## మండల వ్యవసాయ అధికారి వై. రాజవర్ధన్ రెడ్డి

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 19(ప్రభాత ఉదయం)**



కేటిదొడ్డి మండలంలోని పలు ఎరువులు, విత్తనాల విక్రయ కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి వై. రాజవర్ధన్ రెడ్డి ఆదివారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాలలోని స్టాక్ రిజిస్టర్లను, నాణ్యతా ప్రమాణాలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... విత్తనాలు, పురుగుమందులు మరియు ఎరువుల విక్రయాలలో ప్రభుత్వ నియమ నిబంధనలను డీలర్లు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా విక్రయాలు జరిపితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు కొనుగోలు చేసిన ప్రతి ఉత్పత్తికి ఖచ్చితంగా సరైన బిల్లులు (రశీదులు) జారీ చేయాలని డీలర్లను ఆదేశించారు.రైతులు నకిలీ ఉత్పత్తుల బారిన పడకుండా ఉండేందుకు, కేవలం ప్రభుత్వ గుర్తింపు పొందిన, లైసెన్స్ ఉన్న అధీకృత డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలి అని సూచించారు. ప్రతి కొనుగోలుకు సంబంధించి డీలర్ నుండి తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలి అని ఈ బిల్లులే భవిష్యత్తులో ఏదైనా సమస్య వస్తే రైతులకు చట్టపరమైన ఆధారంగా ఉపయోగపడతాయి అని పేర్కొన్నారు. ఆయన వెంటా నిర్వాహకులు వెంకటపురం గోపి, తదితరులు ఉన్నారు.

# దేశానికి అన్నం పెట్టేవాడు రైతు: ఎమ్మెల్యే సతీమణి జ్యోతి కృష్ణమోహన్ రెడ్డి









**అనంతపురం గ్రామంలో వర్షం కోసం గ్రామస్తులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.**

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 19(ప్రభాత ఉదయం)**

దేశానికి అన్నం పెట్టేవాడు రైతు అని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సతీమణి జ్యోతి అన్నారు. ఆదివారం గద్వాల నియోజకవర్గం గద్వాల మండలం పరిధిలో అనంతపురం గ్రామంలో గ్రామస్తులు వర్షం కోసం దేవాలయంలో ప్రత్యేక పూజల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి కృష్ణ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.గ్రామస్తులు రైతులు నిర్వహిస్తున్న మహా యజ్ఞం, ప్రత్యేక పూజలు వరుణ దేవుని కోసం సంతోషకరమన్నారు. చిన్నారులు నిర్వహించిన నృత్య ప్రదర్శనను ఎమ్మెల్యే సతీమణి తిలకించారు. ఎమ్మెల్యే సతీమణి జ్యోతి కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. వర్షాలు లేక రైతులు ఇబ్బంది పడడం జరుగుతుందన్నారు. కాబట్టి గ్రామంలో గ్రామస్తులంతా కలిసి ప్రత్యేకంగా వరుణ దేవుని కోసం త్వరగా వర్షాలు ఉ ండాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామస్తులు చేసిన పూజలు ఫలించి దేవుడు త్వరగా వర్షాలను పడి రైతులకు మంచి పంటలు పండి మంచి గిట్టుబాటు ధర రావాలి రైతులు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అని ఆ భగవంతున్ని వరుణ దేవుని ప్రార్థించడం జరిగిందన్నారు.రైతు అభివృద్ధి చెందుతాయి దేశం అన్ని రంగాల అభివృద్ధి చెందుతుంది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, సీనియర్ నాయకులు జయరామిరెడ్డి, మాజీ ఆలయ కమిటీ డైరెక్టర్ రాధామ్మ రెడ్డి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పటేల్ ప్రభాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, పాత్రికేయులు, అభిమానులు**

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 19(ప్రభాత ఉదయం)**



జోగుళాంబ గద్వాల జిల్లా డీసీసీ మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం గద్వాలలో అభిమానులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుతూ ప్రభాకర్‌రెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అలాగే సీనియర్ పాత్రికేయులు చుక్క సుదర్శన్ రెడ్డి, మహబూబ్ పాషా తదితరులు ప్రభాకర్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా 28వ వార్డు కౌన్సిలర్ చంద్రశేఖర్, సీనియర్ రిపోర్టర్ లోకేష్ ఆచారి, నాయకులు రవిరెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చిట్టెం పురుషోత్తం రెడ్డి తమ మిత్రబృందంతో కలిసి శాలువాతో సత్కరించి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని పటేల్ ప్రభాకర్‌రెడ్డి ఆయురారోగ్యాలతో, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు....

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 19(ప్రభాత ఉదయం)**



20వ తేదీ ( సోమవారం ) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ నేడు ఒక ప్రకటనలో తెలియజేశారు.సోమవారం 20వ తేదీన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ప్రస్తుత ఎల్ - నినో పరిస్థితులపై చేపట్టాల్సిన ముందస్తు చర్యల పట్ల జిల్లా ఇన్చార్జ్ ,వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై నిర్వహించే సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లాకు సంబంధించిన వివిధ శాఖల అధికారులు సమావేశంలో పాల్గొనేందుకు వెళ్తున్నందున సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి ద్వారా తమ సమస్యల పరిష్కారానికి వచ్చే జిల్లా ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి కార్యాలయానికి వచ్చి అసౌకర్యానికి గురి కాకూడదని తెలియజేశారు.




## బహదూర్ గూడ వ్యవహారం..

# 36 మందిపై కేసులు

**శంషాబాద్,,జూలై19(ప్రభాత ఉదయం)**

శంషాబాద్ విమానాశ్రయం సమీపంలోని బహదూర్ గూడ భూముల వ్యవహారంలో జరిగిన ఆందోళన నేపథ్యంలో శంషాబాద్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు.పలువురిపై పోలీసులు కేసులు నమోదు చేశారు.మహిళలు,స్థానిక రైతులు,బీఆర్ఎస్, భాజపా నేతలతోపాటు 36మందిపై కేసులు పెట్టారు. వీరిలో పటోళ్ల కార్తిక్ రెడ్డి,పంతంగి భూపాల్ రెడ్డి, మహేందర్,కోలన్ ప్రదీప్ రెడ్డి,తదితరులు ఉన్నారు. ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించినందుకు కేసులు నమోదు చేశారు.విమానాశ్రయానికి, ఓఆర్ఆర్ కు మధ్య బహదూర్ గూడలో సర్వే నం.62లో 500 ఎకరాలు,సర్వే నం.28లో 150 ఎకరాల ప్రభుత్వ భూములున్నాయి.ఏళ్లుగా స్థానికులు వాటిని సాగు చేసుకుంటున్నారు.బుల్లెట్ రైలు,ఆర్టీసీ బస్సు ప్రాజెక్టుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ భూములను స్వాధీనం చేసుకునేందుకు సిద్ధమైందనే సమాచారంతో కొన్నిరోజులుగా రైతులు గ్రామం దీక్ష చేపట్టారు.కంచె నిర్మాణాన్ని వారు అడ్డుకుంటారనే ఉద్దేశంతో హైడ్రా..పోలీసు బందోబస్తుతో శనివారం వేకువజామున రంగప్రవేశం చేసింది. దీక్షా శిబిరాన్ని తొలగించి ఆ ప్రాంతంలో ఫెన్సింగ్ వేసింది.తమకు న్యాయం చేయాలని 8 రోజులుగా భూముల వద్ద దీక్ష చేస్తున్న రైతులు.. అక్కడికి వచ్చి హైడ్రాను అడ్డుకునేందుకు ప్రయత్నించారు.ఈ క్రమంలో కొందరు ఆందోళనకారులు పోలీసులపై కారం చల్లి,కుర్చీలు విసిరారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.ఈ పరిణామాల నేపథ్యంలో పలువురిపై పోలీసులు కేసులు నమోదుచేశారు.మరోవైపు 650ఎకరాల ప్రభుత్వ భూముల స్వాధీన ప్రక్రియ కొనసాగుతోంది.



## భవన నిర్మాణ కార్మికులకు

# జనసేన అండగా ఉంటుంది

**ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**

**ఏవీబీ పురంలో లేబర్ కార్డు -- ఈ-శ్రమ్ బీమా కార్డు నమోదు కార్యక్రమానికి శ్రీకారం**

**కూకట్ పల్లి, జూలై 19 (ప్రభాత ఉదయం)**

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఏవీబీ పురంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ఆధ్వర్యంలోని లేబర్ కార్డు, ఈ-శ్రమ్ బీమా కార్డు నమోదు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ జాయినింగ్ కమిటీ సభ్యులు, కూకట్‌పల్లి నియోజకవర్గం కంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మాట్లాడుతూ దేశ నిర్మాణంలో భవన నిర్మాణ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఎండనకా, వాననకా కష్టపడి పనిచేస్తూ సమాజ అభివృద్ధికి తమ వంతు సేవలందిస్తున్న కార్మికుల సంక్షేమం ప్రతి ప్రభుత్వానికి ముఖ్య బాధ్యత అని అన్నారు. అలాంటి కార్మికులకు భరోసా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడూ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.లేబర్ కార్డు, ఈ-శ్రమ్ బీమా కార్డుల ద్వారా కార్మికులు ప్రమాద బీమా, ఆర్థిక భద్రత, సంక్షేమ పథకాల ప్రయోజనాలు, అత్యవసర పరిస్థితుల్లో కుటుంబాలకు ఆర్థిక సహాయం వంటి అనేక లబ్ధులను పొందే అవకాశం ఉందని ఆయన వివరించారు. ప్రతి నిర్మాణ కార్మికుడు తప్పనిసరిగా నమోదు చేసుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే, భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి జనసేన పార్టీ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తారని, కార్మిక కుటుంబాల భవిష్యత్తు భద్రంగా ఉండేలా అన్ని విధాలుగా అండగా నిలుస్తారని తెలిపారు. ఈ నమోదు కార్యక్రమానికి స్థానిక కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై లేబర్ కార్డు, ఈ-శ్రమ్ బీమా కార్డు నమోదు ప్రక్రియలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ, కార్మికుల సందేహాలకు నిర్వాహకులు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, రణదీప్, సింహాద్రి, ప్రసాద్, గోవింద్, శివశంకర్, దుర్యోధన, రాజు తదితరులు పాల్గొని కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని జనసేన నాయకులు పేర్కొన్నారు.




# శేరిలింగంపల్లి బీజేపీ వెంకటేశ్వర్ నగర్ డివిజన్-248లో ఘనంగా ఓబీసీ కమిటీ ఏర్పాటు

**ఓబీసీ శక్తిని బలోపేతం చేస్తూ పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని నాయకుల పిలుపు**


**కూకట్ పల్లి, జూలై 19 (ప్రభాత ఉదయం)**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని భారతీయ జనతా పార్టీ వెంకటేశ్వర్ నగర్ డివిజన్-248లో ఓబీసీ కమిటీని డివిజన్ ఓబీసీ అధ్యక్షుడు సిహెచ్. కృష్ణ మురళి పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేశారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, ఓబీసీ వర్గాలను సంఘటితం చేయడం, ప్రజలకు మరింత చేరువ కావడం లక్ష్యంగా ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డివిజన్ అధ్యక్షుడు బాలు యాదవ్, రాష్ట్ర ఓబీసీ నాయకుడు గోవర్ధన్ చారి, మాజీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, డివిజన్ జనరల్ సెక్రటరీ శ్రీకాంత్ యాదవ్ హాజరై నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు బాలు యాదవ్ మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ బలోపేతంలో ఓబీసీ వర్గాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో చురుకుగా వ్యవహరించాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి సేవలందించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, వాటి ప్రయోజనాలను ప్రతి ఇంటికి చేరవేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఓబీసీ నాయకుడు గోవర్ధన్ చారి మాట్లాడుతూ, ఓబీసీ సమాజ అభ్యున్నతికి భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందన్నారు. సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకొని పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా నూతన కమిటీ సభ్యులు కృషి చేయాలని ఆకాంక్షించారు. డివిజన్ ఓబీసీ అధ్యక్షుడు సిహెచ్. కృష్ణ మురళి పటేల్ మాట్లాడుతూ, తనపై పార్టీ నాయకత్వం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు. డివిజన్ పరిధిలోని ప్రతి ఓబీసీ కుటుంబానికి పార్టీని చేరువ చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తామని అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ కమిటీ ఉపాధ్యక్షుడు నాగరాజు, జనరల్ సెక్రటరీ వినీత్ గౌడ్, ఎం. యాదగిరి, కామరాజు యాదవ్, బీజేపీ నాయకులు ప్రశాంత్, కవిత, సంతోష్, బీజేవైఎం అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మహేందర్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కుమార్, హరీష్ యాదవ్ తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఓబీసీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం నూతన కమిటీ సభ్యులను నాయకులు అభినందిస్తూ, పార్టీ అభివృద్ధి, ప్రజా సేవ, ఓబీసీ సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం (ఎ.ఐ.ఎ.వై.ఎస్) తెలంగాణ

# రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కర్క నాగరాజ్ నియామకం

**కూకట్ పల్లి, జూలై 19 (ప్రభాత ఉదయం)**



ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం (ఎ.ఐ.ఎ.వై.ఎస్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ ప్రాంతానికి చెందిన కర్కనాగరాజ్ అధికారికంగా నియమితులయ్యారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం 30వ కోర్ కమిటీ మీటింగ్ హైదరాబాద్ లకిడికపూల్ సమాంతర కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు ఎస్ వరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ నియామక పత్రాన్ని రాష్ట్ర కార్యాలయంలో ఎ.ఐ.ఎ.వై.ఎస్ జాతీయ సమన్వయకర్త ఎస్. వరుణ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కడారం వినయ్ కుమార్ సమక్షంలో కర్కనాగరాజు కు అందజేశారు. ఈ సందర్భంగా కర్క నాగరాజ్ మాట్లాడుతూ... తనపై విశ్వాసం ఉంచి 25 సంవత్సరాల నుండి తను చేస్తున్న సేవలను గుర్తించి ఈ కీలక బాధ్యతను అప్పగించిన ఎ.ఐ.ఎ.వై.ఎస్ జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో కూకట్ పల్లి నియోజకవర్గం అధ్యక్షుడిగా గ్రేటర్ కన్వీనర్ గా, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడిగా పనిచేస్తున్న తనకు రాష్ట్ర స్థాయి పదవి రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. డా. బి. ఆర్. అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లో మరింత విస్తృతంగా చాటుతూ, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సంస్థను మరింత బలోపేతం చేయడానికి సంపూర్ణ అంకితభావంతో, నిబద్ధతతో పనిచేస్తానని ఆయన ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఎ.ఐ.ఎ.వై.ఎస్ నాయకులు, సభ్యులు, శ్రేయోభిలాషులు, అభిమానులు కర్క నాగరాజ్‌కు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఆయన తన నూతన బాధ్యతల్లో విజయవంతంగా రాణించాలని ఆకాంక్షించారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం (ఎ.ఐ.ఎ.వై.ఎస్ ) గ్రేటర్ హైదరాబాద్ కమిటీని పూర్తిగా రద్దు చేస్తున్నట్లు రాష్ట్ర కార్యాలయం, రెడ్ హిల్స్‌లో నిర్వహించిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సెప్టెంబర్ నెలలో గ్రేటర్ హైదరాబాద్‌ను హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి అనే మూడు విభాగాలుగా విభజించి, ఆయా ప్రాంతాలకు అధ్యక్షులను నియమించి పూర్తి స్థాయి కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం స్థాపించి ఈ సంవత్సరం సెప్టెంబర్ నెలతో 50 సంవత్సరాల స్వర్ణోత్సవం (గోల్డెన్ జూబ్లీ) పూర్తి చేసుకుంటున్న సందర్భంగా, భారీ బహిరంగ సభను నిర్వహించాలని సమావేశంలో తీర్మానించారు. యువజన సంఘానికి విశేష సేవలు అందించిన సీనియర్ దళిత నాయకులను ఆ సభలో ఘనంగా సన్మానించడంతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా యువజన సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శులు దుప్పాడ అప్పలరాజు, దాసరి ప్రభు, మంజుల, శాతరి వినయ్ కుమార్, వడ్డే నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608